# వాస్తవం

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

శుక్రవారం 06.02.2026

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు ఓకే



11లో..

# అదుపులేని మాటలు

- సీఎం రేవంత్ సార్...మీకిది తగునా?
- హార్వర్డ్‌లో నేర్చుకున్న పాఠం ఇదేనా?
- శృతిమించిన విమర్శలతో అనర్థమే





బీఆర్ఎస్‌ని కొట్టాలంటే బూతులతో కాదు

ఇచ్చిన హామీల అమలుతోనే జనాల మన్నన

మాటల ప్రభుత్వమా? చేతల ప్రభుత్వమా?

క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితి ఏంటి?

ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే గెలుపెవరిది?

నిజాలు తెలియకుండా రేవంత్ కళ్లకు కార్పోరేట్ మీడియా గంతలు

5లో..

కె.ఆర్ ఉన్నమాట

**తెలంగాణ** సీఎం రేవంత్ రెడ్డి ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో నాయకత్వం అనే అంశం మీద సర్టిఫికెట్ అందుకోవడం సంతోషమే. హార్వర్డ్ యూనివర్సిటీ సర్టిఫికెట్ అందుకుని తెలంగాణకు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో ఎన్నికల భహిరంగ ప్రచార సభలో పాల్గొని చేసిన ప్రసంగం చూస్తే ఆయన నోటి పదును మరింత పెరిగినట్లుగా కన్పించింది.హార్వర్డ్ యూనివర్సిటీలో రేవంత్ ఏం నేర్చుకున్నారో తెలియదు కానీ..మునుపెన్నడూ లేనంత బూతుల పర్వాన్ని చదవడం గమనార్హం.


## తెలంగాణకు 4 వారాల్లో రెగ్యులర్ డీజీపీ

యూపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశం

రాష్ట్రాల్లో యాక్టింగ్ డీజీపీల నియామకం పరిపాటి అయ్యింది

రాష్ట్రాలు జాప్యం చేస్తే మా వద్దకు రండి

యూపీఎస్సీకి సుప్రీం ఆదేశాలు



11లో..






# రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం



రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

కరీంనగర్‌ను పట్టిపీడిస్తున్న డంపు యార్డు సమస్యను పరిష్కరిస్తాం

కరీంనగర్-వరంగల్ నగరాల మధ్య డంపుయార్డు నెలకొల్పి విద్యుత ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం

కరీంనగర్‌కు రింగ్‌రోడ్డు మంజూరు చేస్తాం

కరీంనగర్, వరంగల్ నగరాలను కలిపి అభివృద్ధి చేస్తాం

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి



**దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి అన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజా పాలనను సాగిస్తున్నామని అన్నారు.**

**చొప్పదండి, ఫిబ్రవరి 5:** దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్‌రెడ్డి అన్నారు. రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రజా పాలననను సాగిస్తున్నామని అన్నారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతిబాట కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్‌ను పట్టిపీడిస్తున్న డంపు యార్డు సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. కరీంనగర్-వరంగల్ నగరాల మధ్య డంపుయార్డు నెలకొల్పి విద్యుత ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. కరీంనగర్‌కు రింగ్‌రోడ్డు మంజూరు చేస్తామని, తద్వారా నగర అభివృద్ధి వేగవంతమవుతుందని చెప్పారు. కరీంనగర్, వరంగల్ నగరాలను కలిపి అభివృద్ధి చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. కరీంనగర్ గడ్డ నుంచే మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రారంభమై స్వరాష్ట్ర సాధన దోహదపడిందని గుర్తుచేశారు. ఇందిరమ్మ పథకం ద్వారా లక్షల సంఖ్యలో ఇళ్లను లబ్ధిదారులకు అందించామన్నారు. ఉచిత విద్యుత్ పథకం దేశానికి ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రుల్లో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంటు వంటి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలుచేస్తుందని అన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి లా, ఎల్ఎల్ఎం, ఇంజనీరింగ్ కళాశాలలు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు.తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది వేల కోట్ల (మిగతా 11లో...)

# కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు ప్రారంభం

**మార్కుక్ : వాస్తవం :**



మండల కేంద్రమైన మర్కుక్‌లో బీఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మది నాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న కేసీఆర్ కప్ క్రికెట్ పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. గ్రామీణ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిం చడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వ హిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డితో పా టు మాజీ ప్రజాప్రతినిధులు జడ్పీటీసీ రామచంద్రం, ఎంపీపీ పాండుగౌడ్, మండల బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షులు మ్యాకల కనకయ్య, మర్కుక్ మాజీ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, వివిధ గ్రా మాల సర్పంచులు ముఖ్య అతిథులుగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించా రు. ఈ సందర్భంగా కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ, "క్రీడల్లో గెలుపు– ఓట ములు సహజం. స్నేహపూరిత వాతావ రణంలో పోటీలు కొనసాగిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలి. కేసీఆర్ ఎల్లప్పుడూ యువత, క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. అదే స్ఫూర్తితో ఈ టోర్నమెం ట్‌ను నిర్వహిస్తున్నాం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలకు ఇలాంటి పోటీలు ఎంతో దోహదపడతాయని పే ర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు లు కొండల్ రెడ్డి, రామరాజు, రాణి మల్లేశం, సత్తమ్మ రమేష్, భవాని బాల కిషన్, ఉపసర్పంచులు సాయి మహేష్, నర్సింలు, మాజీ సర్పంచ్ భాస్కర్, వా ర్డు సభ్యులు బబ్బూరి సతీష్ గౌడ్, కల్పన రాజు, మేకల శీను, నాయకులు సుధా కర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బాపురెడ్డి, క్రీడాకారులు ఉన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**మార్కుక్ : వాస్తవం:**

మండల పరిధిలోని భవనందాపూర్ గ్రామానికి చెందిన రెడ్డ మైన నర్సయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) నుంచి రూ.60 వేల రూపాయల ఆర్థిక సహాయం మంజూరైంది. గురువారం గ్రామ సర్పంచ్ సత్తమ్మ రమేష్ లబ్ధిదారునికి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సత్తమ్మ రమేష్ మాట్లాడుతూ అనారోగ్యం కారణంగా ఆర్థిక ఇబ్బం దులు ఎదుర్కొంటున్న నర్సయ్యకు ఈ సహాయం ఎంతో ఊ రట కలిగించిందని పేద మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి వరంగా మారిందని పేర్కొన్నారు. అవసర స మయంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక తోడ్పాటు ప్రజల కు భరోసానిస్తోందన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరి కీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్ జెండా పేదలకు అండ

**పదేళ్ల బిఆర్ఎస్ పల్లెల్లో చేసింది శూన్యం**

**కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేస్తా**

**అధికార పార్టీ అభ్యర్థులు ఉంటేనే అభివృద్ధి సాధ్యం**

**దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

**దుబ్బాక : వాస్తవం :**



దుబ్బాక పట్టణంలో 7, 8, ధర్మాజీపేట వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అ భ్యర్థులకు మద్దతుగా శ్రీనివాస్ రెడ్డి ఇం టింటి ప్రచారంలో పాల్గొన్నారు.. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ఇంది రమ్మ రాజ్యంలోనే పేదల బతుకులు బాగుపడతాయని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక నియోజకవర్గం కాం గ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 7,8 ధర్మాజీపేట వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఇం టింటి ప్రచారం నిర్వహించారు. దుబ్బా క మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలి పిస్తే అని రంగాల్లో వెనుకబడిన దుబ్బా కను అభివృద్ధి బాటలో తీసుకెళ్తారని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. పదేళ్ల కాలంలో దుబ్బాకను అన్ని రంగాల్లో దోచుకున్నారే తప్ప ప్రజలకు అవస రమైన పనులు చేసిన సందర్భాలు లేవ న్నారు. అందుకోసం రాష్ట్రంలో అధికా రంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే దుబ్బాకను అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తారని ఆయన ప్రజలకు హామీలు ఇచ్చారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు నమ్మి మోసపోకుండా చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్య ర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని ఆయన ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ అధ్యక్షు లు నర్మెట ఏసురెడ్డి, కోమటిరెడ్డి పద్మా రెడ్డి,కొత్త మహిపాల్ రెడ్డి,ఖ.భూపతి రెడ్డి, బాస మధు, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

**ప్రసూతి మహిళలకు**

## మదర్ , బేబీ కిట్ల పంపిణీ



**మార్కుక్ : వాస్తవం:**

ప్రసూతి అనంతరం మహిళలు, శిశువులు ఆరోగ్యంగా ఉం డేందుకు అవసరమైన ప్రాథమిక వస్తువులతో కూడిన మదర్ , బేబీ కిట్లను అందజేయడం జరుగుతుందని ఎర్రవల్లి గ్రా మ నూతన సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి కవితా రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మండల పరి ధిలోని ఎర్రవల్లి గ్రామంలో గత సంవత్సరం డిసెంబర్ 22 తర్వాత డెలివరీ అయిన మహిళల తోపాటు ప్రస్తుతం డెలివ రీ అవుతున్న మహిళలకు ఈ కిట్లు అందజేస్తామన్నారు. గు రువారం గ్రామంలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "తల్లిగా మా రిన ప్రతి మహిళకు భరోసా కల్పించడమే మా లక్ష్యం. డెలి వరీ తర్వాత తల్లి, శిశువు సంరక్షణ ఎంతో కీలకం. అందుకే గ్రామంలో ప్రసవమైన ప్రతి మహిళకు ఈ మదర్ అండ్ బేబీ కిట్ తప్పనిసరిగా అందజేస్తాం అని అన్నారు. ఈ కార్యక్ర మంలో గ్రామస్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## 4వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రచారం



**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**

చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ రాదండి మురళి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. "ప్రజలు నన్ను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపిస్తే, 4వ వార్డును అభివృద్ధి దారిలో నిల బెడతానని ప్రజా సమస్యలపైనే నా పోరాటం అన్నారు.

## నిద్ర మబ్బులో మాడుగుల పంచాయతీరాజ్ అధికారులు

**వాస్తవం :మాడుగుల**




రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండల పరిధిలో నాగిళ్ళ గ్రామ పంచాయతీలో పాత పాలక వర్గం పేర్ల బోర్డు దర్శనమి చ్చింది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోయింది తర్వాత కొన్ని రోజులకు స్థానిక సంస్థల సర్పంచ్ ఎలక్షన్లు నిర్వహించారు. కొత్త పాలకవర్గం కొలువుతీరి కూడా రెండు నెలల కాలం గడిచిపోయింది. ఇంతవరకు నాగిళ్ళ గ్రామపంచాయతీలో పాత పాలకవర్గం పేర్లు మార్చలేదు. తమ గ్రామం మం డలంలో ఉందా లేదా మండల అధికారులు నిద్రపోతున్నారా అనే విమర్శలు గ్రామస్తుల నుంచి వస్తున్నాయి.

## 5వార్డు అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా

**వాస్తవం : చెన్నూర్ ఆర్సి**



చెన్నూర్ మున్సిపాలిటీ పరి ధిలోని 5వ వార్డులో ఇంది రానగర్ జోగిని కాలనీ, లైన్ గడ్డ, గెర్రె కాలనీ , సీతరామ్ తోట తది తర ప్రాంతాల్లో మంచినీటి తీవ్ర కొరత, వెలగని వీధిలైట్లు, డ్రైనేజీ వ్యవస్థ తదితర స మస్యలను తీర్చుతానని 5వ వా ర్డు అభ్యర్థి అయిన తగ రం సమ్మక్క స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, పేద ప్రజలకు ఎల్లవేళ లా అందుబాటులో ఉం ట్టూ పనిచేస్తానని హామీ ఇచ్చారు. తగరం సమ్మక్క మాట్లా డుతూ, ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఎయిర్ కండిషన్ ఏసి గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# సీఎం కప్పులో మేడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**విద్యార్థులను అభినందించిన ప్రధానోపాధ్యాయులు ఎల్ సత్య ప్రసాద్**



**మేడిపల్లి : వాస్తవం :** తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ హకీంపేట్‌లో నిర్వహించిన సీ ఎం కప్ టోర్నమెంట్లో మేడ్చల్ మల్కాజ్గిరి అసెంబ్లీ సెగ్మెంట్లో నిర్వహించిన క్రీడా పోటీలలో మేడిపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ క్రీడా ప్రతిభతో పాఠశాలకే కాకుండా మండలానికి గర్వకారణంగా నిలిచారు. మేడ్చల్ అసెంబ్లీ సెగ్మెంట్ స్థాయి పోటీల్లో విద్యార్థులు విశేష విజయాలు సాధించారని ఈ పోటీల్లో క్యారమ్స్ సింగిల్ బాలికల విభాగంలో ఎస్కే సఫినా స్థానాన్ని కైవసం చేసుకోగా, క్యారమ్స్ డబుల్స్ విభాగంలో బాలురు హర్షద్,యువరాజు ప్రథమ స్థానం సాధించారు. బ్యాడ్మింటన్ సింగిల్స్ బాలురు విభాగంలో వి అరవింద్, వి కార్తీక్ జంట ప్రథమ స్థానంలో, బ్యాడ్మింటన్ డబుల్స్ బాలురు విభాగంలో వి కార్తీక్ ద్వితీయ స్థానం సాధించడం విశేషం అని, 8వ తరగతి విద్యార్థిని హేమ జిల్లా స్థాయి వాలీబాల్ జట్టుకు ఎంపిక కావడం పాఠశాల ప్రతిష్టను మరింత పెంచిందని శారీరక విద్య ఉపాధ్యాయుడు లేకపోయినా ఉపాధ్యాయుల సమిష్టి కృషి విద్యార్థుల అంకితభావంతో ఈ ఘనవిజయాలు సాధించడం అభినందనీయమని పాఠశాల ఉపాధ్యాయులు ఎన్ సత్యప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ విజయాలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడిపల్లి క్రీడా ప్రతిభకు నిదర్శనమన్నారు.

# పేదింటి ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి భరోసా

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**వాస్తవం : ధర్మసాగర్**



పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు కళ్యాణ లక్ష్మి పథకం పెద్ద భరోసా ఇస్తోందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ధర్మసాగర్ మండలంలో 69 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.సంక్షేమ పథకాల కోసం ఎవరికీ ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, అవినీతి లేకుండా సుపరిపాలన అందించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

**ముఖ్యనాథ స్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ**

ముప్పారం ముఖ్యనాథ స్వామి దేవాలయంలో జరిగే శివరాత్రి ఉత్సవాల పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి. ఉత్సవాలకు హాజరుకావాలని ఆలయ ట్రస్ట్ కోరింది. స్థానిక ఎంపీ డీవో ఎమ్మార్వో సహా అధికారులకు కూడా ఆహ్వానం పంపింది. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుంటుపల్లి రేణుక ట్రస్ట్ బోర్డు పాలకమండలి, పాల్గొన్నారు..



## న్యాయవాదిపై దాడికి నిరసనగా దుబ్బాక న్యాయవాదుల విధుల బహిష్కరణ



**దుబ్బాక: వాస్తవం:**

మొయినాబాద్ శివారులో కేతుపల్లి గ్రామంలో యువ న్యాయవాది స్వప్న హత్యకు నిరసనగా నేడు సిద్దిపేట జిల్లా దుబ్బాకలో ఉన్న దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా బార్ సెక్రెటరీ చిటుకుల అశోక్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని యువ న్యాయవాది స్వప్నపై హత్యకు పాల్పడిన వ్యక్తిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని మరోసారి న్యాయవాదులపై దాడులు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏ జి పి నాగరాజు రెడ్డి, పోగుల మహేష్,ప్రతాప్ రెడ్డి,వెంకటేశ్ గౌడ్, శ్రీనివాస్, జెడ ఉపేందర్,లింగం, శ్రీరాం రామకృష్ణ ప్రభు, ప్రవీణ్ కుమార్ తదితరు న్యాయవాదులు పాల్గొన్నారు.

## కేజీబీవీని ఎంఈవో ఆకస్మిక తనిఖీ



**మార్కుక్ : వాస్తవం:**

మార్కుక్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ని గురువారం మధ్యాహ్నం ఎంఈవో ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి, సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేశారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించిన ఎంఈవో, వసతి గృహాల్లో పరిశుభ్రత, భోజన నాణ్యత తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించి, విద్యా ప్రమాణాలు మెరుగుపడేలా తీసుకోవాల్సిన చర్యలపై విలువైన సూచనలు అందించారు.కేజీబీవీ విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా బాధ్యతగా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఓ భాగ్యలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు శంకుస్థాపన



**వాస్తవం : ధర్మసాగర్**

ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామ బస్టాండ్ ఆవరణలో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు స్థానిక సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామి శంకుస్థాపన చేశారు. నారాయణగిరి గ్రామ బస్టాండ్ ఆవరణలో గతంలో గ్రామ అభివృద్ధి ప్రదాత వల్లపు రెడ్డి రాం రెడ్డి ఏర్పాటు చేయగా గత కొన్ని సంవత్సరాలుగా వాటిని పునరుద్ధరించలేదు.కాగా ఇటీవల నూతనంగా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టిన పుట్ట రేణుక కుమారస్వామి స్థానిక నాయకులు వల్లపురెడ్డి రాం రెడ్డి సూచన మేరకు నూతన హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు గురువారం కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలోగ్రామ కార్యదర్శి రఘు,మాజీసర్పంచ్ బుద్దే రమేష్,4వా వార్డ్ మెంబర్ ఇంది రమ్మ కమిటీ సభ్యులు గంటే కృష్ణ,దేవరుప్పుల సుధాకర్, బండి బిక్షపతి,ఎండీ ఆసిఫ్ పాల్గొన్నారు.

## గ్రామ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే



**వాస్తవం : ధర్మసాగర్**

ధర్మసాగర్ మండలంలోని సాయిపేట గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన గ్రామ సభకు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనం,ప్రధాన రహదారి వెంట డ్రైనేజ్ నిర్మాణాన్ని 6 నెలల్లో పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు.అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు. గ్రామంలోని విద్యుత్ సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి నాగరాజు, పంచాయతీ కార్యదర్శి బండారి వెంకన్న,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కిచెన్ గార్డెన్

**సందర్శించిన ఎంపీడీవో రాధా రాథోడ్**



**వాస్తవం : లక్ష్మణ చందా**

గురువారం లక్ష్మణ్ చాందా మండలంలోని వద్యాల తాండ గ్రామ పంచాయతీని సందర్శించిన శ్రీమతి రాధా రాథోడ్ ఎంపీ డీవో. ముందుగా తడి చెత్త పొడి చెత్త నిర్వహణను పరిశీలిం చి నాణ్యమైన ఎరువులు తయారు చేసినందుకు అదేవిధంగా పాఠశాల ఆవరణలో సేంద్రియ కిచెన్ గార్డెన్ అద్భుతంగా ఏర్పాటు చేసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాలతో కూడిన కూరగాయలు పండించి పెడుతున్నందుకు దివ్య పంచాయతీ కార్యదర్శి, రాజేష్ సర్పంచ్, మహేష్ ఉపసర్పంచ్, చంద్రశేఖర్ ఉపాధ్యాయుడు, పారిశుధ్య కార్మికులను అభినందించి సన్మానం చేశారు.

# భైంసాలో పీర్జాదీగూడ గులాబీ దండు

**బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారం**

**మేడిపల్లి : వాస్తవం :**

భైంసాలో పట్టణంలో పీర్జాదీగూడ మున్సిపల్ కార్పోరేషన్ గులాబీ దండు జోరు పెంచింది. మాజీ మేయర్, భైంసా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి జక్క వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పీర్జాదీగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులతో కలిసి భైంసా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకోసం విస్తృత ప్రచారం చేస్తున్నారు. భైంసా మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలుస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గత దశాబ్దన్నర కాలంగా భైంసా ప్రజలు మతతత్వ బీజేపీ, ఎంఐఎం పార్టీలతో విసుగు చెందారని,




ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారానికి ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మా జీ కార్పొరేటర్ల దొంతిరి హరి శంకర్ రెడ్డి,కొల్తూరి మహేష్,లేతాకుల రఘు పతిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ ప్రెసిడెంట్ ప్రభు, ఆంజనే యులు,శ్యామల శ్రీనివాస్ రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, అశోక్, శేఖర్, కిరణ్ నాయక్, రమేష్, నాగిరెడ్డి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

### మహిళా న్యాయవాది హత్యకు నిరసనగా

# విధుల బహిష్కరణ



**వాస్తవం : వేములవాడ**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న మహిళా న్యాయవాది స్వప్నను తన సోదరుడే హత్య చేయడం దారుణమని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. హత్యకు నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు గురువారం నల్ల బ్యాడ్జీలు ధరించి నినాదాలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు సదానందం మాట్లాడుతూ న్యాయవా దిగా స్వప్న ప్రాక్టీస్ చేస్తూ ఎదుగుతున్న సమయంలో ఇలాంటి సంఘటన జరగడం దారుణమని, నిందితులను కఠినంగా శిక్షించి వారి తరఫున ఏ న్యాయవాది వకాలత్ వెయ్యొద్దని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి నాగుల సత్యనారాయణరెడ్డి, మహిళ రిప్రజెంటివ్ జక్కుల పద్మ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ అభ్యర్థి బండ్ల స్వామిని గెలిపించండి

**- సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి :**

ప్రజా సమస్యలపై గల మెత్తే గొంతుక సిపిఎం పార్టీ అభ్యర్థి బండ్ల స్వామి ని గెలిపించాలని సిపిఐ ఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం రోజున అభ్యర్థి బండ్ల స్వామితో కలిసి 12వ వార్డు పరిధిలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో అధికారం ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ముంపు గ్రామాల సమస్యలు పట్టించుకోలేదని ప్రజలకు న్యాయం చేయకుండానే బలవంతంగా ఇండ్లు ఖాళీ చేయించి గజ్వేల్ కి తీసుకురావడం జరిగిందని



సంవత్సరాలు గడిచిన నష్టపరిహారం ఇవ్వని పరిస్థితి ఉందని కొంతమంది పెద్దలు మాత్రమే బాగుపడ్డారని పేదలు రైతుల రోడ్డున పడ్డారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అయినా ముంపు గ్రామాలపై ఎటువంటి కదలిక లేదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన పరిష్కారం కాలేదని అన్నారు. ఎన్నికల కోసం ఓటర్లు మభ్యపెడుతూ రెండు పార్టీలు మోసం చేస్తున్నాయని అన్నారు. ముంపు గ్రామాల సమస్యలు, స్ట్రీట్ లైట్లు, రోడ్ల సమస్య పరిష్కారానికి ముందుండి పోరాడే వారికి అవకాశం ఇవ్వాలని సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, రాజు, శ్రీనివాస్, రామారావు, రమేష్, ఘాశీరాం, ప్రవీణ్, వినోద్, నరసిం హారెడ్డి, ప్రశాంత్ పాల్గొన్నారు.

# భూసేకరణ పకడ్బందీగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**వాస్తవం : జైపూర్:** జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా ముంపుకు గురయ్యే భూముల సేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల రాజస్వ మండల అధి. కారి కార్యాలయంలో ఆర్ డి ఓ శ్రీనివాస్ రావుతో కలిసి భూసేక రణ ప్రక్రియపై సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెెక్టర్ మాట్లాడుతూ మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ బ్యాక్ వాటర్ కారణంగా జిల్లాలోని కోటపల్లి మండల పరిధిలో గల దేవులవాడ, అర్జునగుట్ట, రావులపల్లి, రాపనపల్లి గ్రా మాల భూములు ప్రభావితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో భూసేకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలి పారు. అర్హులైన రైతులకు నష్టపరి హారం అందించడంలో భాగంగా భూసేకరణ సక్రమంగా నిర్వ హించాలని, ప్రక్రియ వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# ఎన్నికల నియమావళికి అనుగుణంగా విధులు నిర్వర్తించాలి


**జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్‌బి**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాష్ట్ర ఎన్నికల సంఘం నియమావళికి అనుగుణంగా అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జోనల్ ఆఫీసర్స్, ఆర్ఓలు, ఏఆర్ఓలు, పీఓలు, ఏపీఓలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ హాజరై మాట్లాడారు. ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా.. నిజాయితీగా ఎంతో జాగరూ కతతో నిర్వర్తించాలని ఆదేశించారు. నియమ, నిబంధనల స్పష్టమైన అవగాహన ఉండాలని, ఎస్ ఈ సీ హ్యాండ్ బుక్ వెంట ఉండాలని సూచించారు. ఎస్ ఈసీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని వివరించారు. సిరిసిల్లలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం గీతానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎన్నికల అధికారులు, సిబ్బంది ఎన్నికల సామగ్రితో వారికి కేటాయించిన వాహనాల్లోనే వెళ్లాలని స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, ట్రైనింగ్ నోడల్ అధికారి శ్రీనివాసాచారి, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, తహసీల్దార్ మహేష్ కుమార్ పాల్గొన్నారు.

**పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలి**

ఈ నెల 11 వ తేదీన మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కుసుమ రామయ్య హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పలు కేంద్రాలను జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ గురువారం పరిశీలించారు. దివ్యాంగులకు ర్యాంప్, పో లింగ్ అధికారులు, సిబ్బందికి తాగునీరు, టా యిలెట్స్ అన్ని వసతులు కల్పించాలని ము న్సిపల్ అధికారులను ఆదేశించారు.





# అదుపులేని మాటలు

- **సీఎం రేవంత్ సార్...మీకిది తగునా?**
- **హార్వర్డ్‌లో నేర్చుకున్న పాఠం ఇదేనా?**
- **శృతిమించిన విమర్శలతో అనర్థమే**



**బీఆర్ఎస్‌ని కొట్టాలంటే బూతులతో కాదు**

**ఇచ్చిన హామీల అమలుతోనే జనాల మన్నన**

**మాటల ప్రభుత్వమా? చేతల ప్రభుత్వమా?**

**క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితి ఏంటి?**

**ఇప్పటికిప్పుడు ఎన్నికలొస్తే గెలుపెవరిది?**

**నిజాలు తెలియకుండా రేవంత్ కళ్లకు కార్పొరేట్ మీడియా గంతలు**



**కె.ఆర్ ఉన్నమాట**

**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో నాయకత్వం అనే అంశం మీద సర్టిఫికెట్ అందుకోవడం సంతోషమే. హార్వర్డ్ యూనివర్సిటీ సర్టిఫికెట్ అందుకుని తెలంగాణకు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో ఎన్నికల భహిరంగ ప్రచార సభలో పాల్గొని చేసిన ప్రసంగం చూస్తే ఆయన నోటి పదును మరింత పెరిగినట్లుగా కన్పించింది.హార్వర్డ్ యూనివర్సిటీలో రేవంత్ ఏం నేర్చుకున్నారో తెలియదు కానీ..మునుపెన్నడూ లేనంత బూతుల పర్వాన్ని చదవడం గమనార్హం.**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రఖ్యాత హార్వర్డ్ యూనివర్సిటీలో నాయకత్వం అనే అంశం మీద సర్టిఫికెట్ అందుకోవడం సంతోషమే. హార్వర్డ్ యూనివర్సిటీ సర్టిఫికెట్ అందుకుని తెలంగాణకు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో ఎన్నికల భహిరంగ ప్రచార సభలో పాల్గొని చేసిన ప్రసంగం చూస్తే ఆయన నోటి పదును మరింత పెరిగినట్లుగా కన్పించింది.హార్వర్డ్ యూనివర్సిటీలో రేవంత్ ఏం నేర్చుకున్నారో తెలియదు కానీ.. మునుపెన్నడూ లేనంత బూతుల పర్వాన్ని చదవడం గమనార్హం. బహుషా హార్వర్డ్ యూనివర్సిటీలో నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి? నాయకుడంటే ఎలా ఉండాలి? అనే అంశాల మీద ఎలాంటి శిక్షణ ఇచ్చారో తెలియదు కానీ సీఎం రేవంత్ మాత్రం గతంలో కంటే మరింత దురుసుగా తన నోటికి పనిచెప్పడం సర్వత్రా విమర్శలకు తావిచ్చింది.ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న నేత నుంచి అరెయ్..ఒరెయ్ ..ఎవడివిరా లాంటి పదాలు రావడం సిగ్గు చేటు. ఇటీవల ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో మాజీ ముఖ్యమంత్రి, గులాబీ బాస్ కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇచ్చి విచారించిన సందర్భంలో తెలంగాణ జాతిపితకు నోటీసులు ఇస్తారా? అని బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేశారు.తెలంగాణ జాతి పిత కేసీఆర్ అవునో కాదో? అనేది ప్రజల అభిమానానికి సంబంధించిన అంశం.ప్రత్యేక తెలంగాణ కోసం పోరాడిన వ్యక్తిగా కేసీఆర్‌ని గొప్పగా కీర్తించేవారు ఉన్నట్లే విమర్శించేవారుంటారు.ఈ విషయంలో సీఎం రేవంత్ మిర్యాల గూడ సభలో మాట్లాడుతూ.. ఎవనికిరా నువ్వు జాతిపితవు, నీ జాతికి మాత్రమే నువ్వు జాతిపితవని మాజీ ముఖ్యమంత్రి, తనకంటే వయస్సులో పెద్దవాడైన కేసీఆర్‌పై రేవంత్ నోరుపారేసుకున్నారు.రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన కేసీఆర్ మీద చేసిన విమర్శలు కేసీఆర్ వ్యతిరేకులకు వినసొంపుగా అన్పించేవి.ఆ పాత్ర అంతటితో ముగిసిపోయింది. ఒక్కసారి సీఎం కుర్చీలో కూర్చున్న తర్వాత నోటి నుంచే వచ్చే ప్రతీ మాట ఎంతో విలువైనది..చేసే విమర్శల ప్రభావం సమాజం మీద తప్పక ఉంటుంది. ఈ విషయాన్ని మరచిన సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా ఉపయోగిస్తుండటంపై విమర్శలను ఎదుర్కొ నేలా చేస్తోంది. అయితే ఎన్ని విమర్శలు వచ్చినా రేవంత్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. రోజురోజుకు తన స్థాయిని మరచి ప్రతిపక్ష నేతల మీద శృతిమించిన పదాలను వాడటం పూర్తిగా అభ్యంతరకరం. ఇంతలా దిగజారి బూతులు వాడిన చరిత్ర గతంలో ఎన్నడూ చూడ లేదు. కేసీఆర్, కేటీఆర్, బండి సంజయ్ వంటి నేతల విమర్శలు కూడా హద్దులు దాటిన విషయం గతంలో చూశాం.వారి ప్రతిష్ఠ ప్రజల్లో పలచన అయిన విషయం మరువరాదు. అయితే సీఎం హెూ దాలో ఉన్న రేవంత్ రెడ్డి మైకు దొరికితే తను ప్రతిపక్ష నేత పాత్రలోకి మారిపోతుండటం గమనార్హం. హద్దులు దాటిన ప్రసంగాలు.. అనవసర పదప్రయోగాలు చేస్తుండటం ఆయన గౌరవాన్ని ఆయనే తగ్గించుకుంటున్నారనే అభిప్రాయం స్వంత పార్టీ నేతల నుంచే ఉంది. వాస్తవానికి సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ఎదుగుదల ఇలాంటి పదప్రయోగంతోనే ముడిపడిందనే వారున్నారు.మొదటి నుంచి ఆయన తీరే అది.అయితే అదంతా గతం. ఒక్కసారి ముఖ్యమంత్రి అయిన తర్వాత తన మాటలతీరు, హావభావాలు మార్చుకోవాల్సిందే.అలా చేయకుండా నేను ఇలానే తిట్ల దండకాలను చదువుతా..కార్యకర్తలు చప్పట్లు బాగా కొడుతున్నారు అనుకుంటే అది ఆయన చేస్తున్న తప్పిదమే.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేండ్లు పూర్తయి మూడో ఏడాది నడుస్తోంది.ఈ క్రమంలో ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలు మీద దృష్టి నిలపాల్సిన ముఖ్యమంత్రి కేవలం ప్రతిపక్ష నేత కేసీఆర్ అండ్ ఫ్యామిలీని టార్గెట్ చేయడం కాంగ్రెస్ పార్టీతోపాటు,ప్రభుత్వం మీద తప్పక ప్రభావం ఉంటుంది.ఇప్పటికే రేవంత్ సర్కార్ మీద అన్నివర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది.ఈ వ్యతిరేకత ఉప్పెన మాదిరిగా మారకముందే తన పాలనాతీరును మార్చుకోవాలి.కేవలం మాటల ప్రభుత్వమే చేతల ప్రభుత్వం కాదనే ప్రచారం ప్రజల్లోకి బలంగా వెళుతోంది.గత కేసీఆర్ పదేండ్ల పాలనను రేవంత్ సర్కార్‌ని జనం పోల్చుకుంటున్నారు.అసలు క్షేత్రస్థాయిలో ప్రభుత్వం మీద ఎలాంటి అభిప్రాయం ఉందనే విషయాన్నే మరచి రోజురోజుకు పార్టీకి,ప్రభుత్వానికి డ్యామేజ్ చర్యలకు సీఎం రేవంతే పూనుకోవడం గమనార్హం.పాలనలో అనేక తప్పిదాలకు తోడు ఇటు తన నోటి దురుసుతో జనాల్లో రేవంత్ ప్రభ పూర్తిగా మసకబారింది.ఈ విషయాన్ని దాచిపెట్టిన ప్రధాన మీడియాలు తమ స్వలాభం కోసం రేవంత్ భజన చేస్తూ ఆయన కళ్లకు గంతలు కడుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి దోహదపడిన అన్ని వర్గాలు ఇప్పుడు రేవంత్ సర్కార్‌కి వ్యతిరేకంగా బలంగా ప్రచారాన్ని చేపడుతున్నాయి.ఉద్యోగుల నుంచి జర్నలిస్టుల దాకా ఇప్పుడు రేవంత్ పాలనపై మండపడుతున్నాయి. మెజార్టీ వర్గమైన రైతన్నలు రేవంత్ పాలనపై నిప్పులు కక్కుతున్నారు. ఇదంతా క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితి.మరి ఈ పరిస్థితిని సరిచేసుకోకుండా కేవలం కేసీఆర్ అండ్ ఫ్యామిలీని టార్గెట్ చేయడం మీదనే రేవంత్ దృష్టి నిలపడం పూర్తిగా రాజకీయ వైఫల్యమే.బీఆర్ఎస్ శ్రేణులు తన మాటల తీరుతో కసిగా పనిచేసే పరిస్థితిని రేవంతే కల్పిస్తుండటం విశేషం. ప్రత్యర్థి పార్టీలను,నేతలను బూతులతో నిర్వీర్యం చేస్తామనుకోవడం తాత్కాలిక ఆనందమే అవుతుంది తప్ప మరొకటి కాదు.ఇప్పుడు కేసీఆర్‌ని ఎవడికి నువ్వు జాతిపితవురా..అంటూ ఆయన కమ్యూనిటీ మీదనే విరుచుకుపడటం.. రేవంత్ వాడిన భాషను కనీసం ఎడిట్ చేయకుండా కొన్ని తొత్తు మీడియాలు అలానే ప్రచురించడం... జర్నలిజం విలువలకు తిలోదకాలిచ్చిన పేపర్ కటింగులను కొందరు సామాజిక మాధ్యమాల్లో షేర్లు చేస్తూ తెగ హడావిడి చేస్తున్నారు. ఇలాంటి హడావిడి, మతిలేని చర్యలతో చివరకు కేసీఆర్‌కు నష్టం చేయకపోగా మరింత మేలు చేసే చర్యనే అవుతుంది. ఇప్పటికే రేవంత్ తన అవివేక చర్యలతో కేసీఆర్‌ని యాక్టివ్ చేస్తున్నారు.జనంలోకి రప్పిస్తున్నారు.గడిచిన ఎన్నికల్లో కారుకు అయింది కేవలం టక్కరు మాత్రమే. కొన్ని పొరపాట్లు చేయకుండా నాటి సిట్టింగు శాసనసభ్యులను కొంతమందిని మార్చి ఉండి ఉంటే మళ్లీ బీఆర్ఎస్సే అధికారంలోకి వచ్చి ఉండేది.

ఇప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీకి బలమైన ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ మాత్రమే. పల్లెల నుంచి పట్నం దాకా బీఆర్ఎస్‌కు బలమైన ఓటు బ్యాంకు ఉన్నది.అన్ని నియోజకవర్గాల్లో ఎన్నికల బరిలో నిలిచే సామర్థ్యం ఉన్న నేతలు ఆ పార్టీలో ఉన్నారు.ఇలాంటి పరిస్థితుల్లో బీఆర్ఎస్‌ని వచ్చే ఎన్నికల్లో దెబ్బతీసి మళ్లీ కాంగ్రెస్ జెండా రెపరెపలాడించాలంటే అది కేసీఆర్ అండ్ ఫ్యామిలీని బూతులతో తిట్టడమో లేక అతీగతి లేని కేసులతో ఇరుకున పెడితేనో కుదిరే పని కాదు. ఇలాంటి చర్యలతో ఓ వైపు బీఆర్ఎస్ శ్రేణులు పట్టుదలతో పనిచేసే పరిస్థితి కల్పిస్తుండగా మరోవైపు తటస్థ ఓటర్లలో కేసీఆర్ మీద సానుభూతి వస్తోంది.అందుకే ముందుగా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో చిత్తశుద్ధి చూపాలి.కొత్త కొత్త హామీలు ఇవ్వకుండా ఇచ్చిన హామీలను పకడ్బందీగా అమలు చేయాలి.అలాదే నిర్ణయాలు ప్రకటించే ముందు పార్టీ నేతలు, మంత్రుల సలహాలు తీసుకోవాలి.మైకు దొరికితే పూనం వచ్చినట్లు మాట్లాడటం.. ప్రకటనలు చేయడం తర్వాత ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవడం వంటి చర్యలతో తనకు పాలన మీద పట్టులేదనే విషయాన్ని ప్రజలు తేలిగ్గా అర్థం చేసుకునే పరిస్థితి ఉంది.ఒక నిర్ణయం తీసుకునే ముందు దాని మంచీచెడులు ఆలోచించి..సాధ్యాసాధ్యాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన తర్వాత ప్రకటించి పక్కాగా అమలు చేస్తే ప్రభుత్వం మీద ముఖ్యమంత్రి మీద జనాల్లో సదాభిప్రాయం ఏర్పడుతుంది.సీఎం మాటల మీద జనాల్లో విశ్వసనీయత పెరుగుతుంది. దురదృష్టవశాత్తు ఈ విషయంలో రేవంత్ వైఫల్యం కొట్టొచ్చినట్లు కన్పిస్తుంది. అదిగో ఫ్యూచర్ సిటీ అని హంగామా చేయడం చూశాం.ఉన్న నగరంలోనే మౌలిక వసతుల కల్పన సక్రమంగా లేదు.కొత్తగా మహానగరాన్ని నిర్మిస్తామని చెప్పడం ఏపీలో చంద్రబాబు నాయుడు అదిగో అమరావతి..ఇదిగో సింగపూర్ అన్నట్లే ఉన్నది.ఇక మూసీ సుందరీకరణ,హైడ్రావంటి అలివికాని,ఆచరణ సాధ్యంకాని పథకాలను నెత్తిన ఎత్తుకోడం పరిపాలనా అనుభవ లేమితోనే. ఇలా చెప్పుకుంటూపోతే సీఎంగా రేవంత్ ఆకట్టుకునే పాలన చేయలేకపోయారని చెప్పడంలో కొందరికి ఇబ్బందికరంగా ఉండొచ్చు. వీటన్నింటికి తోడు మంత్రులు,సీఎం మధ్య సఖ్యత లేకపోవడం,మీడియాలో కొందరు మంత్రులను టార్గెట్‌చేసి వారికి వ్యతిరేకంగా తప్పుడు కథనాలను వచ్చిన వ్యవహారంలో పార్టీ ప్రతిష్ట,ప్రభుత్వ గౌరవం పూర్తిగా దిగజారింది.ఇలాంటి పరిస్థితుల్లో సీఎం రేవంత్ అప్రమత్తంగా ఉండకుండా తనే ప్రభుత్వ ఇమేజ్‌ని డ్యామేజ్ చేసేవిధంగా అహంకారపూర్తి భాషను ఉపయోగించడం మరింత ముందుకు వెళ్ళి కమ్యూనిటీ ప్రస్తావన తేవడం అనేది ఏరకమైన రాజకీయమో రేవంత్‌కే తెలియాలి.ఒక కమ్యూనిటీని దూషించడం అతిపెద్ద రాజకీయ తప్పిదమే. కేసీఆర్ ఈ పొరపాటు చేయలేదు.తన చుట్టూ ఉన్న అతిముఖ్య నాయకుల్లో ఎక్కువ శాతం రెడ్డి సామాజిక వర్గం నేతలే ఉంటారు.కులాల ప్రాతిపదికన చేసే విమర్శలు ఎప్పుడూ సత్ఫలితాలు ఇవ్వవు.పైగా ఆయా వర్గాల నుంచి శత్రుత్వం కొనితెచ్చుకున్నట్లవుతుంది. ఇప్పుడు రేవంత్ కూడా రోజుకోవర్గాన్ని దూరం చేసుకుంటున్నారు.ఇదంతా అనవసర రాజకీయమే.రాజకీయాల్లో రాణించాలంటే కేవలం నోటికి పదును ఉంటే సరిపోతుందనుకుంటే పొరపాటే.ఈ ఫార్ములా కొంతమేరకు పనిచేస్తుంది.తమకు పడని నేతను రాయగూడని భాషలో తిడుతుంటే ఆనందపడిపోయేవారుంటారు.. అలాంటివారికి ఇలాంటి చర్యలు ఆనందాన్ని ఇస్తాయి కావచ్చు.అయితే అలాంటి వారి సంఖ్య స్వల్పం.మరి అలాంటి వారికోసం నోరు పారేసుకోవడం విజ్ఞత అన్పించుకోదు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు వాడిన భాషనే సీఎం అయిన తర్వాత కూడా ఉపయోగిస్తుండటంపై విమర్శలను ఎదుర్కొనేలా చేస్తోంది. అయితే ఎన్ని విమర్శలు వచ్చినా రేవంత్ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. రోజురోజుకు తన స్థాయిని మరచి ప్రతిపక్ష నేతల మీద శృతిమిం చిన పదాలను వాడటం పూర్తిగా అభ్యంతరకరం. ఇంతలా దిగజారి బూతులు వాడిన చరిత్ర గతంలో ఎన్నడూ చూడ లేదు.**

కొందరు కొన్ని కారణాలతో రాజకీయాల్లో పదవులు అందుకుంటున్నారు.కొందరు పార్టీకి చేసిన సేవలతో పదవులు దక్కించుకుంటుండగా మరి కొందరు కేవలం ప్రత్యర్థి నేతలు, పార్టీలను రాయగూడని భాషలో తిట్లదండకాలు అందుకుంటూ పదవులు దక్కించుకుంటున్నారు.ఇలాంటివారికి కొన్ని పార్టీలు పదవులు ఇస్తుండటం దురదృష్టకరం.మేము కూడా ఇలానే తిట్లదండకాలను నమ్ముకుంటే మాకు పదవులు దక్కుతాయని పోటీలు పడి ప్రత్యర్థి పార్టీల నేతల మీద నోరుపారేసుకుంటూ అధిష్టానం ముందు మార్కులు సంపాదించాలనే నీచమైన రాజకీయాలను కొన్ని పార్టీలు ప్రోత్సహించడం దారుణం.ఇలాంటి చర్యలను అడ్డుకోవాల్సిన ముఖ్యనేతలే తామే శృతిమించిన విమర్శలను చేస్తుండటం రాజకీయాల్లో బూతుల జాడ్యం పెరిగేలా చేస్తోంది. ఇప్పటికైనా అన్ని పార్టీల నేతలు ఈ అనైతిక రాజకీయానికి ముగింపు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ప్రజలు ఛీకొట్టే పరిస్థితి తెచ్చుకుంటారు.తాజాగా ఓ కొత్త నటుడు పాడిన బూతు పాట మీద జనంలో వ్యతిరేకత ఎలా వచ్చిదో.. బూతు పాట పాడిన సదరు సినీ యాక్టర్‌ని సోషల్ మీడియాలో ఎంతలా విమర్శిస్తున్నారో ప్రతీ ఒక్కరికీ గుణపాఠం కావాలి.అది కేసీఆర్ అయినా రేవంత్ అయినా అందరికీ వర్తిస్తుంది.

......................

**మానసాని కృష్ణా రెడ్డి**
**9618616110**
**8074124190**

# పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

**మగ్గిడి స్వరూప-శ్రీనివాస్**

**వాస్తవం : రామగుండం రూరల్**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మురుమూరు గ్రామం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మగ్గిడి సర్పంచ్ స్వరూప- శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలకు వస్తున్నటువంటి ప్రతి పిల్లలకు ప్రతిరోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం, సంపూర్ణ ఆహారం అయినటువంటి ఆకుకూరలు, పప్పులు,గుడ్లు,పాలు వంటి సంపూర్ణ ఆహారం పాఠశాలలోని విద్యార్థులకు అందించాలని, విద్యార్థులు ఇంటి వద్ద కూడా సంపూర్ణ ఆహారం తీసుకోవాలని, పిల్లలు ఇలాంటి సంపూర్ణ ఆహారం తీసుకోవడం వల్ల శారీరక, మానసిక, జ్ఞానం ఎదుగుదలకు ఎంతో దోహదపడుతుంది. అలాగే విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని అయ్యే విధంగా ఉపాధ్యాయులు చూడాలని,విద్యార్థులకు విద్య రంగం,క్రీడారంగం, క్రమశిక్షణ అనేది ఉపాధ్యాయులు సక్రమంగా నేర్పాలని, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఇలాంటి పద్ధతులు నేర్పినట్లైతే రాబోయే కాలంలో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదుగుతారని తెలుపుతూ ప్రతిరోజు తప్పకుండా విద్యార్థులకు సంపూర్ణ ఆహారం ఇవ్వాలని వంపాఠశాలలోని విద్యార్థులకు పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగిందని సర్పంచ్ మగ్గిడి స్వరూప తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప- శ్రీనివాస్, ఉప సర్పంచ్ యాదండ్ల సుమన్ యాదవ్, వార్డు సభ్యులు, ప్రధానోపాధ్యాయులు బాల శివారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



### పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వార్డుల వారిగా

# రిటర్నింగ్ ఆఫీసర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి

**రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించిన..కమిషనర్ ఆకుల వెంకటేష్**

**వాస్తవం :పెద్దపల్లి ఆర్ సీ**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో పొలిటికల్ పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడాం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతు మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వార్డుల వారిగా రిటర్నింగ్ ఆఫీసర్ల వద్ద అందుబాటులో ఉన్నాయని పట్టణంలోని ఉద్యోగులకు వేరే చోట ఎలక్షన్ డ్యూటీ పడినట్లయితే వారు సంబంధిత వార్డు రిటర్నింగ్ ఆఫీసర్ కు సంప్రదించినట్లయితే వారికి పోస్టల్ బ్యాలెట్ ఓటు ఇవ్వబడుతుందని మున్సిపల్ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి పోస్టల్ బ్యాలెట్ బాక్స్ ని ఓట్ల లెక్కింపు సందర్భంగా ఈ నెల 13-02-2026 రోజున ఏజెంట్ల సమక్షంలో తెరవబడుతుందని అన్నారు కావున




మీయొక్క ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. అలాగే వార్డుల వారిగా పోలింగ్ చిట్టీలు కూడ వార్డ్ ఆఫీసర్ల, మెప్మా ఆర్పీలు,(బిఎల్ఓ) బూత్ లెవల్ ఆఫీసర్ల ద్వార ఎన్నింటికి పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం వారి ముందు పోస్టల్ బ్యాలెట్ బాక్స్ ఓపెన్ చేసి వారికి చూపించి వారి ఆధ్వర్యంలో సీల్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ ఎన్నికల అధికారి,మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్,టౌన్ ప్లానింగ్ అధికార్లు నరేష్,వినయ్,కిరణ్ మాస్టర్ ట్రైనర్ కృష్ణ రెడ్డి,మున్సిపల్ అకౌంటెంట్ నాగవేణి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ అభ్యర్థులకు అవగాహన సదస్సు

**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికల సందర్భంగా గురువారం ఉదయం 10.30 గంటలకు పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని 36 వార్డులకు గాను 157 మంది నామినేషన్ వేసిన అభ్యర్థులకు రాష్ట్ర ఎలక్షన్ జనరల్ అబ్జర్వర్ పద్మజ రాణి, ఎక్స్పెండచర్ అబ్జర్వర్ సుజాత ఆధ్వర్యంలో అవగహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ 2వ సాధారణ ఎన్నికలు-2026 ఈ నెల 11-02-2026 ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు ఉన్నందున పెద్దపల్లి పట్టణంలో 36 వార్డులకు గాను 157 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల సమయంలో వారు పాటించవలసిన నియమనిబంధనలు వారి యొక్క ఖర్చులు ఎన్నికల అబ్జార్వర్, వారి అసిస్టెంట్ అబ్జర్వర్ కు తెలియజేయవలసి ఉంటుందని అలాగే ప్రచార వాహనలకు తప్పనిసరిగా మున్సిపల్ నుండి అనుమతి తీసుకోవాలని నామినేషన్ వేసిన అభ్యర్థి,వారి యొక్క ఏజెంట్ వారి పత్రాలు మీ యొక్క రిటర్నింగ్ అధికారికి సమర్పించినట్లయితే మీకు ఐడెంటి కార్డ్స్ ఇవ్వడం జరుగుతుంది అని ఓటింగ్




రోజు వారు మాత్రమే రిటర్నింగ్ ఆఫీస్ అనుమతి ద్వారనే లోపలికి వెళ్లడం జరుగుతుంది అని అన్నారు. అలాగే పెద్దపల్లి పట్టణంలో ఉద్యోగులకు వేరే చోట ఎలక్షన్ డ్యూటీ ఉన్నట్లయితే పోస్టల్ బ్యాలెట్ ఓటు ద్వార ఓటు వేయవచ్చని పోస్టల్ బ్యాలెట్ ఓటు రిటర్నింగ్ ఆఫీసర్ వద్ద అందుబాటులో ఉంచడం జరిగిందని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్స్లో మీ యొక్క ఓటును సద్వినియోగం చేసుకోవలని అన్నారు. అదే విదంగా 36 వార్డులకు సంబంధించిన ఓటర్ చిట్టిలను వార్డ్ ఆఫీసర్లు,మెప్మా ఆర్పీలు మరియు బూత్ లెవల్ ఆఫీసర్ ( బి ఎల్ ఓ) ద్వార ఇంటింటికి పంచడం జరుగుతుంది అని అన్నారు.

### ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు

# క్విజ్ పోటీలు

**మండల విద్యాధికారి వినయ్ కుమార్**



**వాస్తవం: చందుర్తి**

జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి ఓరుగంటి వినయ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం తోపాటు, జిజ్ఞాస, పోటీ తత్వాన్ని పెంపొందించడమే ఈ పోటీల ఉద్దేశ్యమని అన్నారు. ప్రాథమిక పాఠశాలలో మూడు నుంచి ఐదో తరగతి చదివే విద్యార్థులకు ఈ నెల 17 న కాంప్లెక్స్ స్థాయి క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంప్లెక్స్ స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు ఈ నెల 25న మండల స్థాయిలో తుది పోటీలు నిర్వహించనున్నామని, ఈ క్విజ్ పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంస పత్రం, విజేతలకు జ్ఞాపికలు అందజేయనున్నట్లు వెల్లడించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**వాస్తవం :ఉప్పల్:** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం అని నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ అన్నారు.నాచారం డివిజన్ విఎస్ టి కాలనీ వాసి మహమ్మద్ షాహిన్ అనారోగ్య కారణాలతో గత కొంత కాలంగా నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.వారి చికిత్స ఖర్చు కోసం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సంప్రదించగా,వారికి ఒక లక్ష ఇరవై వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ ఏర్పాటు చేశారు.సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్,మహమ్మద్ యాకూబ్,పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శాశ్వత పరిష్కారం

**కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు**

**వాస్తవం : ఉప్పల్**



రామంతపూర్ డివిజన్ పరిధిలోని ఇంద్రనగర్ మజీద్ లైన్‌లో రూ. 30 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను గురువారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు పర్యటించి పరిశీలించారు. గతంలో ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన పాత సేవరేజ్ లైన్ కారణంగా ఇంద్రనగర్ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తించిన కార్పొరేటర్, సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇంద్రనగర్ మెట్ల గల్లీ నుంచి మార్కండేయ స్వామి గుడి వరకు 300 డయా పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయించారు. ఈ పనులలో భాగంగా, ఇంద్రనగర్ ఈద్గా నుంచి మార్కండేయ స్వామి గుడి వరకు రూ. 30 లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు కార్పొరేటర్ తెలిపారు. ఈ రోడ్డు పూర్తయితే స్థానిక ప్రజలకు రాకపోకల సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంకురి కుమారస్వామి, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బొడ్డుపల్లి దానయ్య, దామోదర కామేశ్వరరావు, శీలం సోమశేఖర్, గౌడ్, దేవా, జకిరియా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓటుహక్కును స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలి

**సీఐ నాగేశ్వర్రావు**

**మున్సిపల్ కేంద్రంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్**

**వాస్తవం : తిరుమలగిరి**



సూర్యాపేట జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో నాగారం సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈనెల 11వ తేదీన మున్సిపాలిటీ ఎన్నికల జరగనున్న సందర్భంగా స్థానిక ఓటర్లలో భద్రతాభావం కల్పించడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టామని సీఐ అన్నారు. తద్వారా కాలనీలలో, గల్లీలలో పౌరులకు ఎన్నికల నియమావళి పట్ల అవగాహన కలుగుతుందని తెలిపారు. ఎన్నికల రోజు ఓటు హక్కును స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవడం కోసం పోలీస్ శాఖ పూర్తి రక్షణ భద్రత కల్పిస్తుందని చెప్పారు. పౌరులు స్వేచ్ఛగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, ప్రలోభాలకు గురికాకుండా ఉండాలని కోరారు. ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు నిబంధనల మేరకు ప్రచారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎస్సైవెంకటరెడ్డి, అర్వపల్లి ఎస్సై సైదులు, నాగారం ఎస్సై చిరంజీవి, సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ నగదు, మద్యం రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

**చెక్ పోస్ట్‌ల వద్ద విధులలో ఉన్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి**

**వెంకటాపూర్ చెక్ పోస్ట్‌ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బిగితే**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో వెంకటాపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను పట్టణ ఇన్స్పెక్టర్ తో కలసి జిల్లా ఎస్పీ మహేష్ బిగితే గురువారం తనిఖీ చేసి వాహన తనిఖీల రిజిస్టర్లు పరిశీలించరు. చెస్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వివరాలను నమోదు చేయాలన్నారు. పోలింగ్ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉంటు ఓటర్లను ప్రలోభ పెట్టే విధంగా జరిగే నగదు, మద్యం వంటి అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు. మున్సిపల్ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఎన్నికల నియమావళి ఉల్లంఘనలపై 6 కేసులు నమోదు చేయడం జరిగిందని, తనిఖీల్లో రూ. 26,70,000 నగదు సీజ్ చేయడం జరిగిందని, 10 కేసులలో 85.695 లీటర్ల మద్యం సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ మొత్తం సజావుగా జరిగేలా 80 కేసులలో 127 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ప్రజలందరూ తమ ఓటు హక్కును నిర్భయంగావినియోగించుకునేలా పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎస్పీ మహేష్ బి గితే వెల్లడించారు. ఈకార్యక్రమంలో సిరిసిల్ల పట్టణ సిఐ కె కృష్ణ, ఎస్ఐ శ్రీకాంత్, సిబ్బందిపాల్గొన్నారు.

# వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

**10 వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి రేఖ ప్రవీణ్**

**వాస్తవం : అందోల్**



మున్సిపల్ పరిధిలోని పదవ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అందోల్ జోగిపేట మున్సిపల్ 10 వాడు కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల రేఖప్రవీణ్ కుమార్అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వారు ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం మాట్లాడారు. పదవ వార్డ్ లో గతంలో మమ్మల్ని ఆదరించి గెలిపించాలని దానికి అనుగుణంగానే వాటిలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టాలని ఇంకా మిగిలిన పెండింగ్ పనులు పూర్తి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. అలాగే అర్హులైన వారందరికీ ఇందిరమఇండ్లు మంత్రి ఆశీర్వాదంతో మంజూరు చేయిస్తానని తెలిపారు. అలాగే వార్డు అభివృద్ధి పదంలో నడిపిస్తామని తెలిపారు. ఇప్పటికీ వార్డులో ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయి పనులు నడుస్తున్నాయని పేర్కొన్నారు. అవసరమైతే ఇంకా ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు. అలాగే గతంలో వార్డులో సిసి రోడ్లు మురికి కాలువలు లాంటి అభివృద్ధి పనులు చేపట్టామని ఇంకా మరెన్నో వార్డులో చేయాల్సి ఉందని ఈసారి ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించాలని పేర్కొన్నారు.

**తాత రాచప్ప పేరు మీద**

# వార్డులో సీసీ కెమెరాలు ఏర్పాటు

**16వ వార్డ్ కాంగ్రెస్ అభ్యర్థి పట్లోళ్ల శీను**



**వాస్తవం : అందోల్**

మా తాతగారైన పట్లోళ్ల రా చప్ప పేరు మీద 16వ వార్డులో సీసీ కెమెరాల ఏర్పాటు చేస్తానని అవార్డు కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి పట్లోళ్ల శ్రీనివాస్ అన్నారు. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ ఎన్నిక ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం మాట్లాడారు. 16 వార్డు ప్రజల కోరిక మేరకు ఇదివరకే వారు ఎక్కడ కోరితే అక్కడ వార్డు లో రెండు బోర్లు వేసామని, అవసరమైతే గెలిచినాక ఇంకా రెండు బోర్లు వేస్తామని ఆయన తెలిపారు. అదే కాకుండా వార్డు పరిధిలోని పరిధిలోని ఆయా ప్రధాన కూడలిల వద్ద అవసరమైనన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. కౌన్సిలర్ గా నన్ను వార్డు ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే నేను స్థానికంగానే ఉండడం మూలంగా ఏ సమస్య వచ్చినా సత్వర పరిష్కా రాణి కి కృషి చేస్తానన్నారు. ఈ ఆయన వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు వార్డు పెద్దలు సత్యావరత్, సత్యం, రమేష్ అప్ప, అశోక్, రవి అప్ప, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు. మున్సిపల్ మూడో వార్డు ను బొమ్మరిల్లు చేస్తా.

**మూడో వార్డు బిజెపి అభ్యర్థిగా**

# పులుగు గోపి

## ఎన్నికల ప్రచారం



**వాస్తవం : అందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని మూడో వార్డును బొమ్మరిల్లుగా తయారు చేయడానికి కృషి చేస్తానని అందోల్ జోగిపేట మున్సిపల్ మూడవవార్డు బిజెపి అభ్యర్థి పులుగు గోపి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మూడవ వార్డులోని బృందావన్ కాలనీ( వెంచర్) లో ఇంటింటి ప్రచారం చేసి ఆయన మాట్లాడారు. మూడవ వాడు అభివృద్ధిలో వెనకబడి ఉందని అందులో సమస్యలను సత్వర పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అలాగే నూతనంగా ఏర్పడ్డ బృందావన్ కాలనీలో( వెంచర్లో) ఏ సమస్య ఉన్న అందుబాటులో ఉండి పరిష్కరిస్తానని ఆయన తెలియపరిచారు, గతంలో రెండు సార్లు గెలిచిన అనుభవం ఉన్నందున వార్డు సమస్యల పరిష్కారం సులభంగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

వాస్తవం:తిరుమలగిరి

నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ తేజస్ నందన్ లాల్ తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు చేపట్టిన చర్యలో భాగంగా తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో యంగ్ ఇండియా ఇంట గ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మిక పర్యటనచేసి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. 200 కోట్ల రూపాయలతో 20 ఎకరాల తో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్ నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శిం చి అధికారులకు పలు సూచనలు చేశారు. సంబంధిత గుత్తేదారుకు భవన నిర్మాణ పనులలో నాణ్యతకు ఎక్క డా రాజీ పడకుండా పనులు చేయాలని, అవసరమైతే



ఎక్కువమంది పని వారిని పెట్టి భవనాన్ని త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణుమాధ వ్, ఎంపీడీవో, ఎమ్మార్వో, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కోర్టు తీర్పు అక్రమార్కులకు చెంపపెట్టు

**బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి**

వాస్తవం రాజేంద్రనగర్

రిట్ నెంబర్ 29073 ప్రకారం హైడ్రా తీసుకున్న చర్య లను సమర్థిస్తూ తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు అక్ర మార్కులకు చెంపపెట్టు అని శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియ ల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొమ్ము ఉపేందర్ నాథ్ రెడ్డి అన్నారు. గురువారం హైకోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో ఆయన మాట్లాడు తూ... నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర రెసిడెన్షియల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ చట్టబద్ధంగా 543/2021 నెంబర్ తో రిజిస్టర్ అయిందన్నారు. ఈ అసోసియేషన్ తరఫున ప్రజల మౌలిక వసతుల కొరకు స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఈ స్థలం పై కన్నేసిన కబ్జాదారులు 30 కోట్ల విలువ గల 1250 గజాల పార్కు స్థలం, ఎనిమిది వందల గజాల కమిటీ హాల్ స్థలం, 600 గజాల సెప్టిక్ ట్యాంక్ స్థలాన్ని ఆక్ర మించారని తెలిపారు. ఈ ఆక్రమణలను అడ్డుకోవడా నికి గత ఏడు సంవత్సరాలుగా న్యాయ పోరాటాన్ని కొ నసాగిస్తున్నామని పేర్కొన్నారు. కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశామ



ని చెప్పారు. హైడ్రా అధికారులు తీసుకున్న చర్యలతో కోర్టు తీర్పు వెలువరించిందని వెల్లడించారు. స్థానిక నాయకులు కొస్త మున్సిపల్ ప్రజాప్రతినిధులుగా మారా రని వారికి అధికారులు తోడైయ్యారని ఆరోపించారు. కంచె చేను మేసిన చందంగా కబ్జాలకు పాల్పడ్డారని అన్నారు. ఆక్రమణదారులు న్యాయస్థానాన్ని మభ్యపెట్టడా నికి ప్రయత్నించారని సూచించారు. ప్రజలు ఇలాంటి బోగస్ వెల్ఫేర్ సంస్థల ఆధీనంలో జరిగిన నిర్మాణాల ఫ్లాట్లను కొని మోసపోవద్దని మధ్యవర్తుల మాటలు నమ్మవద్దని తెలియజేశారు.

# స్వయం సహాయక సంఘాలకు పక్కా భవనం



భూమిపూజ చేసిన సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి

తుంగతుర్తి : వాస్తవం

తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామంలో మహిళా స్వయం సహాయక సంఘాల సౌకర్యార్థం నిర్మి స్తున్న 'సంఘ బంధం' నూతన భవనానికి గురువారం సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళా సం ఘాలను మరింత బలోపేతం చేసేందుకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 10 లక్షల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో సకల హంగులతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నట్లు వెల్ల డించారు. భవిష్యత్తులో గ్రామ, మండల సమాఖ్యల స మావేశాలు నిర్వహించుకోవడానికి, సంఘం కార్యకలా పాలకు ఈ భవనం కేంద్ర బిందువుగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప స ర్పంచ్ సరిత, గ్రామపంచాయతీ సభ్యులు సుకన్య, లా వణ్య, జానకమ్మ, మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీనివా స్, మాజీ సర్పంచ్ చిత్తలూరి సోమశేఖర్, పంచాయతీ రాజ్ డివిజనల్ ఇంజనీర్ , లింగా నాయక్, అసిస్టెంట్ ఇంజనీర్ మహేష్, ఇతర గ్రామ పెద్దలు యాదగిరి, దేవదాసు, పోతరాజు, రాయుడు, నరేష్, భద్రయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు

పీఎం శ్రీ విద్యాలయాలపై

# జిల్లా ఇంచార్జి కలెక్టర్ సమీక్ష



వాస్తవం : సిరిసిల్ల

పీఎం శ్రీ కింద ఎంపికైన విద్యాలయాలపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీ క్ష సమావేశం నిర్వహించారు. పీఎం శ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక కాగా, విజ్ఞాన వి హార యాత్రలు, యోగా శిక్షణ తరగతులు, సైన్స్ ఫె యిర్ తదితర అంశాలపై ఆయా విద్యాలయాల్లో వివి ధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జి ల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వాటిపై జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, ఆయా పాఠశాలల హెచ్ఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వాటిపై అధికారుల కు పలు సూచనలు చేశారు.

# వాహనాల తనిఖీలు



వాస్తవం : చందుర్తి

వేములవాడ- కోరుట్ల ప్రధాన రహదారిలోని చందుర్తి మండలం మూడపల్లి లో గురువారం సాయంత్రం చందుర్తి ఎస్ ఐ జిల్లెల రమేష్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ జిల్లె ల్ల రమేష్ మాట్లాడుతూ..డ్రంక్ అండ్ డ్రైవ్, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని, చేసినచో కేసు నమోదు చేసి జైలుకి తరలిస్తామని వాహనదారులను హెచ్చరించా రు. ఓవర్ స్పీడ్తో చాలా ప్రమాదాలు సంభవిస్తాయ న్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నియమావళిని పాటించాలని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చ రించారు.

# సాగునీటి అడ్డంకులు తొలగిస్తాం



దౌల్తాబాద్ : వాస్తవం

మల్లన్న సాగర్ నుండి రామయంపేట కు వెళ్లే 13 ఐ కెనాల్ లో మట్టి తుంగ పేరుకుపోవడంతో సాగునీటి అడ్డంకులను తొలగించాలని కాంట్రాక్టర్లు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు. గురువారం దుబ్బాక క్యాంపు కార్యాలయంలో దొమ్మాట,సూరంప ల్లి, గాజులపల్లి, జంగాపల్లి, అల్మాజిపూర్ గ్రామాల సర్పంచులు, రైతులు కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. రైతుల ఇబ్బందులపై వెంటనే స్పందిం చిన ఎమ్మెల్యే కెనాల్ కాంట్రాక్టర్ తో మాట్లాడి కెనాల్ లో భూమ్ మిషన్లు ఏర్పాటు చేసి మట్టి,తుంగను తొల గించాలని ఆదేశించారు. కాలువ శుభ్రపరిచే పనులకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని రేపటినుండి పనులు ప్రారంభించాలని కాంట్రాక్టర్లు సూచించారు. అవస రమైతే తానే వచ్చి పరిశీలిస్తానని తెలిపారు. కాంట్రాక్టు సానుకూలంగా స్పందించి తక్షణమే పనులు ప్రారంభి స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట, గాజులపల్లి, జంగపల్లి,అల్మాజిపూర్ గ్రామాల 200 మంది రైతులు పాల్గొన్నారు.

# దుబ్బాక మీద కెసిఆర్‌కున్న ప్రేమ రేవంత్‌కు ఉంటుందా

**నాడు పట్టణాభివృద్ధిలో వికాసం నేడు వికారం**

**రేవంత్ హయాంలో తెలంగాణ అస్తవ్యస్తం**

**దుబ్బాకలో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన**

**దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక : వాస్తవం**



మన దుబ్బాక మీద మన కెసిఆర్ కున్న ప్రేమ సీఎం రేవంత్ రెడ్డికి ఉంటుందా..? దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపు నిచ్చారు..రేకుల కుంట ఎల్లమ్మ మల్లిఖార్జున స్వామి దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహించి చెల్లాపూర్, మల్లాయిపల్లి లో దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కెసిఆర్ హయాంలోనే పట్టణ, పల్లె వికాసం జరిగిందని, రేవంత్ హయాంలో వికారంగా మారిందన్నారు.. గ్రామాలకు ట్రాక్టర్ లు, స్మశాన వాటికలు, డంప్ షెడ్ లు, నర్సరీలు, ఇంటింటికి తాగునీరు అందించడం జరిగిందన్నారు..లి కాంగ్రెస్ హయాంలో ట్రాక్టర్ లో డీజిల్ పోయలేని పరిస్థితి దాపురించిందన్నారు.. వ్యవసాయ నియోజకవర్గమైన దుబ్బాక లో మల్లన్న సాగర్ ప్రాజెక్టు తో పాటు కాలువలు నిర్మించుకొని నీళ్లు పారించుకోవడం జరిగిందన్నారు..రెండేళ్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉప కాలువలు కూడా నిర్మించడం లేదని ఆయన విమర్శించారు..సాధారణ ఎన్నికల్లో అలివికాని హామీలు ఇచ్చి అమలు చేయడంలో రేవంత్ సర్కార్. బొక్క బోర్లా పడిందన్నారు.. ప్రచారం కు వొచ్చే కాంగ్రెస్ నాయకులను మహిళలకు 2500పించిన్, కళ్యాణ లక్ష్మిలో త ులం బంగారం, కెసిఆర్ కిట్, రైతు బంధు గురుంచి, 6గ్యారంటీ లపై 420 హామీలపై నిలదీయాలన్నారు. రేవంత్ రెడ్డి కి తెలంగాణ అభివృద్ధి మీద సోయి లేదని, కక్ష సాధింపు రాజకీయాలు చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు..కెసిఆర్ కు దుబ్బాక అంటే అమితమైన ప్రేమ ఉందని, కెసిఆర్ తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.. రెండేళ్ల తర్వాత మన ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తామని ఆయన భరోసా ఇచ్చారు.. కారు గుర్తుకు ఓటేసి బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**మంథని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి పార్థివదేహానికి**

# నివాళులర్పించిన మంత్రి శ్రీధర్ బాబు



**వాస్తవం : మంథని**

మంథని పట్టణంలోని కూరగాయల మార్కెట్ సమీపంలోని రాంరెడ్డి కాంప్లెక్స్ తీసుకువచ్చినటువంటి మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి పార్థివదేహాన్నీ గురువారం సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం కుటుంబ సభ్యులకు సునీల్ రెడ్డి,అనిల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాంరెడ్డి గ్రామ సర్పంచిగా,ఎంపీపీగా,శాసనసభ్యునిగా ఆయన మంథని నియోజకవర్గానికి ఎనలేని సేవ చేశారనీ అతని ఆత్మకు శాంతి చేకూరాలని అని అన్నారు.

# నిరుపేద కుటుంబానికి 11,500 ఆర్థిక సహాయం

**అందజేసిన లయన్స్ క్లబ్ సభ్యులు**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన ఒక నిరుపేద కుటుంబానికి ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ సభ్యులు 11,500 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకుఎల్లారెడ్డిపేట శాఖలో బుధవారం ఫిక్స్డ్ డిపాజిట్‌గా జమ చేసి, ఆ పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.హరిదాస్‌నగర్ గ్రామానికి చెందిన తౌటి మల్లేశం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబం పెద్దదిక్కును కోల్పోయింది. నివాసానికి సరైన ఇల్లు లేక, గుంటెడు భూమి కూడా లేని పరిస్థితిలో ఆ కుటుంబం దుర్భర జీవితం గడుపుతోంది. ప్రస్తుతం మల్లేశం భార్య దేవలక్ష్మి కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తోంది.దేవలక్ష్మికి ఇద్దరు కుమార్తెలు ఉండగా, పెద్ద కుమార్తె దివ్యకు అప్పులు చేసి వివాహం నిర్వహించారు. చిన్న కుమార్తె కీర్తన సిద్దిపేటలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. ఈ కుటుంబం దీనస్థితిని గ్రామ సర్పంచ్ సిర్రం నాగరాజు యాదవ్ లయన్స్ క్లబ్ ఎల్లారెడ్డిపేట అధ్యక్షుడు కొలనూరి శంకర్‌కు తెలియజేయగా, ఆయన స్పందించి లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు నంది కిషన్, రావుల లింగారెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి,ముత్యంరెడ్డి, మెండే శ్రీనివాస్ యాదవ్,గుర్రల రాజిరెడ్డి, వంగ శ్రీకాంత్ రెడ్డి, బందారపు లక్ష్మారెడ్డి, సిర్రం నాగరాజు యాదవ్, మెకానిక్ సాంబయ్య, రావుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే వంగ మల్లారెడ్డి, బండారి బాల్‌రెడ్డి, కస్తూరి ప్రవీణ్ రెడ్డి, గ్రామస్తులు హాజరయ్యారు.

**ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన ఆరు నెలల్లోనే**

# మూడు చక్రాల స్కూటీ మంజూరు



**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**

ప్రజా పాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తు చేసుకున్న ఆరు నెలల లోపే మూడు చక్రాల స్కూటీ మంజూరు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎల్లారెడ్డిపేట మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన అంగవికలాంగుడు మెడిశెట్టి రాజశేఖర్ తెలిపారు. గత ప్రభుత్వంలో పలుమార్లు మూడు చక్రాల వాహనం కోసం దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకపోయిందని, అయితే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా పాలనలో మళ్లీ దరఖాస్తు చేయగా ఆరు నెలల లోపే స్కూటీ మంజూరు కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి, అలాగే స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు రాజశేఖర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


# ప్రతి ఓటర్‌కు ఓటరు స్లిప్పు అందజేయాలి

**అదనపు కలెక్టర్ ఉస్థానిక రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ**

**వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి**



మునిసిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా గురువారం ఎన్ టి పి సి,పి టి ఎస్ కాకతీయ కళ్యాణ మండపంలో అంగన్వాడీ టీచర్లు,మెప్మా ఆర్ పిలు వార్డు అధికారులు ,వార్డు అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు.రా మగుండం నగర పాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి సరాసరి 750 మంది ఓటర్ లకు ఒక పోలింగ్ కేంద్రం చొప్పున మొత్తం 277 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఓటరు స్లిప్పు పంపిణీ చేసినప్పుడు పోలింగ్ కేంద్రం చిరునామా కూడా సదరు ఓటర్‌కు తెలియజేయాలని అన్నారు.అలాగే పోలింగ్ కేంద్రానికి ఓటు వేయడానికి వచ్చేటప్పుడు ఒరిజినల్ గుర్తింపు కార్డు తీసుకురావాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఓటర్ స్లిప్పులు దుర్వినియోగం కాకుండా ఉండడానికి విధుల్లో ఉన్న సిబ్బంది మాత్రమే ఇంటికి వెళ్లి పంపిణీ చేయాలితప్పా ఇతరులకు ఇవ్వరాదని అన్నారు. పోలింగ్ శాతం పెరగడానికి ఓటరు స్లిప్పు కీలకమైనందున నిర్ణీత గడువులోగా పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు పద్మజా రాణి, సుజాత,అసిస్టెంట్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఎ సి పి శ్రీహరి,టి పి ఎస్ నవీన్,శిక్షకులు స్వరూప్ చంద్, కేడశీ శ్రీనివాస్, జె.శ్రీనివాస్,రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శంకర్ రావు,ఖాజా,మెప్మా టి ఎం సి మౌనిక,ఆర్ ఓ లు,ఎ ఆర్ ఓ లు,సి ఓ లు పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని నంబర్ వన్‌గా తీర్చిదిద్దుతాం



(మొదటిపేజీ తరువాయి)

రూపాయల రైతు బీమా పంపిణీ చేశామని, రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేసి 48 గంటల్లోనే వారి ఖాతా ల్లో డబ్బులు జమ చేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని, సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్లే మహిళలకు ఉచిత బస్సుసౌకర్యం కల్పించామన్నారు.ఆర్టీసీలో మహిళా సంఘాలకు వెయ్యి అద్దె బస్సులను కేటాయించామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. వాటికి యజమానులు మహిళలేనని అన్నారు. అదానీ, అంబానీలకు దీటుగా మహిళలకు సోలార్ పవర్‌ప్లాంట్ల నిర్వహణ, వెయ్యి మెగా వాట్ల విద్యుత ఉత్పత్తి చేసే బాధ్యతలు అప్పగించామని చెప్పారు. జగిత్యాలలో రోడ్డు విస్తరణ, యంగ్ ఇండియా స్కూల్ కోసం స్థలాన్ని కేటాయిస్తామని సీఎం ప్రకటించారు. ఈ సభలో జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, కరీంనగర్ శ్రీ సీతారామచంద్ర జిల్లా మహిళా సమాఖ్యకు రూ. 110.10 కోట్ల చెక్కును అందజేశారు.



# గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు ఓకే

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన నాటి నుంచి విజయవంతంగా చేపట్టిన మొట్టమొదటి గ్రూప్-1 నియామకాలకు హైకోర్టు పచ్చజెండా ఊపింది. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల ఫలితాలను కొట్టేస్తూ సింగిల్ జడ్జి గత ఏడాది సెప్టెంబర్ 9న ఇచ్చిన తీర్పును కొట్టేస్తూ.. హైకోర్టు డివిజన్ బెంచ్ గురువారం 123 పేజీల తీర్పును వెలువరించింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి, టీజీపీఎస్సీకి, ఇప్పటికే ఉద్యోగాలు చేస్తున్న విజయవంతమైన అభ్యర్థులకు భారీ ఊరట లభించినట్లయింది. గ్రూప్-1 ప్రధాన పరీక్షల సమాధాన పత్రాల మూల్యాంకనంలో లోపాలు, డబుల్ హాల్‌టికెట్లు, పరీక్షా కేంద్రాల కేటాయింపు, కొన్ని సెంటర్లలో ఎక్కువమంది ఎంపిక కావడం, ఎంపిక చేసిన అభ్యర్థులను కొన్ని సెంటర్లకు కేటాయించడం, తెలుగు మాధ్యమ అభ్యర్థులపై వివక్ష, ఎవాల్యుయేటర్ల ఎంపికలో లోపాల వంటి కారణాలను చూపుతూ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను కొట్టేయాలని.. గతంలో హైకోర్టు సింగిల్ జడ్జి వద్ద పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. తుది మార్కుల జాబితా, జనరల్ ర్యాంకుల జాబితాను కొట్టేస్తూ తీర్పు ఇచ్చారు. ఆ తీర్పు చెల్లదని, తప్పులతడకగా ఉందని పేర్కొంటూ టీజీపీఎస్సీ, ఎంపికైన అభ్యర్థులు హైకోర్టు డివిజన్ బెంచ్‌లో రిట్ అప్పీళ్లు దాఖలు చేశారు. ఈ అప్పీళ్లపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. టీజీపీఎస్సీ తరఫున అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి, సీనియర్ న్యాయవాది ఎస్. నిరంజన్‌రెడ్డి, కమిషన్ స్టాండింగ్ కౌన్సిల్ పీఎస్ రాజశేఖర్, విజయవంతమైన అభ్యర్థుల తరఫున సీనియర్ న్యాయవాది డి.ప్రకాశ్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రతివాదుల (రిట్ పిటిషనర్లు లేదా విజయవంతం కాని అభ్యర్థుల) తరఫున సీనియర్ న్యాయవాదులు రచనారెడ్డి, జి.విద్యాసాగర్, సురేందర్‌రావు తదితరులు వాదనలు వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం.. "పరీక్షల నిర్వహణలో అసమగ్రత, వివక్ష, భారీ లోపాలు, పేపర్ లీకేజీ వంటి వ్యవస్థీకృత తప్పిదాలు ఏమైనా ఉన్నాయా? అని చూడాల్సి ఉంటుంది. మాల్‌ప్రాక్టీస్ జరిగిందని ఎలాంటి అనుమానాలకూ తావులేని విధంగా నిరూపణ జరగాలి.సింగిల్ జడ్జి మొత్తం పరీక్షలను రద్దు చేసి మళ్లీ పరీక్షలు నిర్వహించాలని లేదా మోడరేషన్ పద్ధతిలో రీ-ఎవాల్యుయేషన్ చేయాలని తీర్పు ఇచ్చారు. తప్పు జరిగిందని నిర్ధారణకు వచ్చిన తర్వాత రీ-ఎవాల్యుయేషన్ చేస్తే మొదటి ఇచ్చిన మొత్తం మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాలన్న తీర్పు ఎలా అమలవుతుంది? కాబట్టి సింగిల్ జడ్జి తీర్పులో లోపం ఉంది. రెండు హాల్‌టికెట్ల జారీ అక్రమమని సింగిల్ జడ్జి పేర్కొన్నారు. నోటిఫికేషన్ ప్రకారం రెండు హాల్‌టికెట్ల జారీపై ఎలాంటి నిషేధం లేదు. ప్రిలిమినరీ పరీక్షలకు, మెయిన్స్ పరీక్షలకు రెండు వేర్వేరు హాల్‌టికెట్‌లు ఇచ్చారు. మెయిన్స్ హాల్‌టికెట్‌లపై అభ్యర్థి ప్రిలిమనరీ హాల్‌టికెట్ నంబర్ కూడా ఉంది. సివిల్ జడ్జి, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు వంటి పరీక్షల్లో సైతం రెండు హాల్‌టికెట్లు ఇచ్చారు. ఇలా ఇవ్వడం వల్ల నష్టం ఏంటి అనేది సింగిల్ జడ్జి వివరించలేదు. ర్యాండమైజేషన్ పద్ధతి పాటించినప్పుడు 18, 19 సెంటర్లకు కేవలం మహిళలు మాత్రమే ఎలా వచ్చారు? ఆ రెండు సెంటర్లలో పురుషులకు టాయిలెట్స్ లేకపోవడం, ఇతర లాజిస్టిక్స్ సమస్య ఉన్నందున అక్కడ కేవలం మహిళలను మాత్రమే కేటాయించారు. ఈ మేరకు సాఫ్ట్‌వేర్‌లో మార్పు చేశారు.




దీనివల్ల అన్యాయం జరిగినట్లు, ఏకపక్షంగా వ్యవహరించినట్లు కాదు. అందుకు ఆధారాలు లేవు. దివ్యాంగ అభ్యర్థుల సౌకర్యం కోసం సెంటర్ల సంఖ్యను 45 నుంచి 46కు పెంచారు. సెంటర్ల పెంపు కమిషన్ విచక్షణపై ఆధారపడి ఉంటుంది. దీనికి దురుద్దేశాన్ని ఎలా ఆపాదిస్తారు? అలాగే మొత్తం అభ్యర్థుల సంఖ్యలో తేడాలు అనే విషయంలో కూడా.. ఆంగ్లంలో అర్హత సాధించని వారి ఫలితాలు నిలిపేయడం వల్ల తేడాలు ఉన్నట్లు కమిషన్ స్పష్టమైన వివరణ ఇచ్చింది. సమాధాన పత్రాల మూల్యాంకనంలో మూడో ఎవాల్యుయేషన్‌కు బార్ కోడ్, బబ్లింగ్ లేదనే విషయంలో.. మొదటి, రెండు ఎవాల్యుయేషన్‌లలో 15 శాతానికి పైగా తేడా ఉంటేనే మూడూ ఎవాల్యూయేషన్‌కు వెళ్తుందని కమిషన్ వివరణ ఇచ్చింది. ఏ ఒక్క అభ్యర్థికో అనుకూలంగా ఎవాల్యుయేషన్ జరిగినట్లు ఎలాంటి ఆధారాలూ లేవు. అభ్యర్థుల మార్కులు ఎవరికి వారివే మాత్రమే కనిపించే విధంగా పబ్లిష్ చేయడం వల్ల నష్టం ఏమీ లేదు. మార్కులు తక్కువ వచ్చాయని భావిస్తే రీకౌంటింగ్ ఆప్షన్ ఉంది. ఎవాల్యుయేటర్ల ఎంపికలో తప్పులు జరిగాయని.. డాక్టర్ ఎంఏ మాలిక్ అనే ప్రైవేటు ట్యూటర్‌ను తీసుకున్నారనే ఆరోపణలకు కమిషన్ సమాధానం ఇచ్చింది.

# తెలంగాణకు 4 వారాల్లో రెగ్యులర్ డీజీపీ

### యూపీఎస్సీకి సుప్రీంకోర్టు ఆదేశం
### రాష్ట్రాల్లో యాక్టింగ్ డీజీపీల నియామకం పరిపాటి అయ్యింది
### రాష్ట్రాలు జాప్యం చేస్తే మా వద్దకు రండి
### యూపీఎస్సీకి సుప్రీం స్పష్టమైన ఆదేశాలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5 :** తెలంగాణలో రెగ్యులర్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) నియామక ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తిచేయాలని యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)ను సుప్రీంకోర్టు గురువారం ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వాలకు రెగ్యులర్ డీజీపీల నియామకం ఇష్టం ఉండదని, ప్రభుత్వాల ట్రాప్‌లో యూపీఎస్సీ పడొద్దని సూచించింది. పలు రాష్ట్రాల్లో యాక్టింగ్ డీజీపీలను నియమించడంపై అసహనం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో అన్ని అర్హతలున్న సీనియర్ అధికారులకు నష్టం జరుగుతోందని తెలిపింది. గత ఏడాది సెప్టెంబర్ 26న డీజీపీ జితేందర్ పదవీ విరమణ చేయడంతో, 1994 బ్యాచ్ ఐపీఎస్ అధికారి శివధర్ రెడ్డికి ప్రభుత్వం డీజీపీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించిన విషయం తెలిసిందే. ఈ నియామకం 'ప్రకాశ్ సింగ్' కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధమని సామాజిక కార్యకర్త టి.ధనగోపాల్‌రావు రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించారు. శివధర్‌రెడ్డి నియామకాన్ని నిలిపివేసి, నిబంధనల ప్రకారం రెగ్యులర్ డీజీపీని నియమించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. దీంతో నాలుగు వారాల్లో రెగ్యులర్ డీజీపీ నియామక ప్రక్రియను పూర్తి చేయాలని జస్టిస్ పుల్ల కార్తీక్ ధర్మాసనం యూపీఎస్సీని ఆదేశించగా, ఆ తీర్పును సవాల్ చేస్తూ ఈ ఏడాది జనవరి 29న యూపీఎస్సీ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. ఈ పిటిషన్‌ను సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చీలతో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది. యూపీఎస్సీ తరఫున సీనియర్ న్యాయవాది నరేశ్ కౌశిక్, తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదించారు. తెలంగాణ ప్రభుత్వం రెగ్యులర్ డీజీపీ నియామకానికి ప్రతిపాదనలు పంపలేదని, యాక్టింగ్ డీజీపీని నియమించుకుందని యూపీఎస్సీ తరఫు నరేశ్ కౌషిక్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. 'ప్రకాశ్ సింగ్ కేసులో 2006లో సుప్రీంకోర్టు స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది. రాష్ట్రాలు డీజీపీ పదవీ విరమణకు మూడు నెలల ముందుగానే కొత్త డీజీపీ నియామకానికి సంబంధించి యూపీఎస్సీకి ప్రతిపాదనలు పంపాలి. ఆ పేర్లను పరిశీలించిన యూపీఎస్సీ ప్యానల్ కొత్త డీజీపీకి సంబంధించి రాష్ట్రానికి సిఫారసు చేస్తుంది. కానీ, రాష్ట్రాలు ప్రతిపాదనలు పంపడంలో జాప్యం చేస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే యాక్టింగ్ డీజీపీలను నియమించుకుంటున్నాయి. తెలంగాణ సైతం నూతన డీజీపీ నియామకం కోసం చేసే ప్రతిపాదనలను నిర్దేశించిన మూడు నెలల ముందు పంపలేదు' అని తెలిపారు. దీంతో అలాంటప్పుడు మీరు (యూపీఎస్సీ) తెలంగాణ ప్రభుత్వంపై ఎందుకు ధిక్కార కేసు దాఖలు చేయలేదని సీజేఐ ప్రశ్నించారు. పోలీసు సంస్కరణల కోసం సుప్రీంకోర్టు గతంలో ప్రకాశ్ సింగ్ కేసులో ఇచ్చిన స్పష్టమైన తీర్పును, మార్గదర్శకాలను రాష్ట్రప్రభుత్వాలు ఎందుకు పాటించటంలేదని నిలదీశారు. హైకోర్టు తీర్పుపై తాము స్టే విధిస్తే ఇప్పుడు తెలంగాణ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఈ అంశంలో తెలంగాణ నిర్లక్ష్యంతోపాటు యూపీఎస్సీ బాధ్యతను విస్మరించినట్లు కనిపిస్తోందని చురకలంటించారు. 'తెలంగాణలోరెగ్యులర్ డీజీపీ ఎలాగూ లేరు. కనీసం యాక్టింగ్ డీజీపీ కూడా లేకపోతే పరిస్థితి ఏమిటి? తెలంగాణ ప్రభుత్వం మూడు నెలల గడువు పాటించనప్పుడే మీరు కోర్టు ధిక్కార పిటిషన్ వేస్తే బాగుండేది. అప్పుడు మౌనంగా ఉండి.. ఇప్పుడు సాకులు చెబుతామంటే ఎలా?'అని యూపీఎస్సీ తీరును సీజేఐ ప్రశ్నించారు. రెగ్యులర్ డీజీపీలను నియమించటం రాష్ట్రాలకు ఇష్టముండదని, యాక్టింగ్ డీజీపీలంటేనే ఇష్టమని సీజేఐ వ్యాఖ్యానించారు. రాష్ట్రాల ట్రాప్‌లో పడొద్దని యూపీఎస్సీకి సూచించారు. ఇకపై రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోయినా, ప్రతిపాదనలు పంపడంలో జాప్యం చేసినా వెంటనే సుప్రీం కోర్టులో కోర్టు ధిక్కార అప్లికేషన్ దాఖలు చే యాలని సూచించారు. సకాలంలో స్పందించని రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యులపై (ప్రధాన కార్య దర్శులు/హోం కార్యదర్శులు) చర్యలు తప్పవని సీజేఐ హెచ్చరించారు. ఇకనైనా ఎంపానల్ మెంట్ కమిటీ మీటింగ్ (ఈసీఎం) వీలైనంత త్వరగా నిర్వహించి తెలంగాణలో రెగ్యులర్ డీజీపీ నియామకానికి సిఫారసు చేయాలని యూపీఎస్సీని ఆదేశించారు.

# రాష్ట్రంలో అరాచక పాలన

**మాజీ మంత్రి**

**కొప్పుల ఈశ్వర్...**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**



రామగుండం లో అరాచక పాలన సాగుతుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరు కంటి చందర్ అన్నారు.ఈ సందర్భంగా పలు వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుతం రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని వారు అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలో రాష్ట్ర ప్రజలను ఆశ పెట్టి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిందని అన్నారు.ప్రజలు ఆశపడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేశారని ప్రజలు ఆశపడడం తప్పు కాదు కాంగ్రెస్ పార్టీ మోసం చేయడం తప్పని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ప్రజలకు చేసింది ఏమీ లేదని, రాష్ట్రంలో ఏవర్గం కూడా సంతోషంగా లేదని వారు అన్నారు.ఈ ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటు వేస్తే వారి పరిపాలన బాగుందని, ఒప్పుకున్నట్లే అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఇదే మంచి సమయమని వారు అన్నారు.రామగుండం నియోజకవర్గంలో నడుస్తున్న రౌడీల దుర్మార్గుల పాలన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలంతా చరమగీతం పాడాలని బీ.ఆర్.ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ కోరారు. రామగుండం కార్పోరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ,మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 23,52,53, 54,55, 41,35 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ... రామగుండంలో అభివృద్ధి పేరిట జరుగుతున్నది విధ్వంసం ... రాత్రి పూట దొంగ లాగా మైసమ్మ దేవాలయాలు దుకాణాలు కూల్చడం ఇక్కడ నిత్యం జరుగుతుందన్నారు. రామగుండంలో నియంత పాలన పోవాలంటే బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. రామగుండం ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ నియంతలాగా వ్యవ హరిస్తూ ఎన్నికల్లో గెలువలేక బీ. ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీ సులతో బెదిరింపులు చేస్తూ విత్ డ్రాలు చేయించారన్నారు.

చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చి వారిని రోడ్డుపై పడేశాన్నారు. ప్రశ్నిస్తే కేసులు నీలదిస్తే దాడులు చేయడం ఇక్కడ జరుగుతోందన్నారు.అబద్దాలకు మట్టసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ, అడ్డగోలు హమిలిచ్చి అమలు చేయకుండా ప్రజలను వచించింది రేవంత్ సర్కార్ కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు సమయంలో ప్రతేక్షంగా సంతకాలు చేసిన అభయహస్తం కార్డు పేరిట ప్రతి ఇంటికి అందించి నమ్మబలికి ఎన్నికల్లో గెలిచాకా హామిలను అమలు పర్చడం లేదన్నారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడం అధికారంలోకి వచ్చాక మర్చిపోవడం కాంగ్రెస్కు పరి పాటిగా మారిందని మండిపడ్డారు. 420 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి, 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండు సంవత్సరాలు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్య బట్టారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మి కులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబి డ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే ఆడ పిల్లలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారన్నారు. రాజీవ్ యువ కిరణాల పేరుతో నాలుగు సార్లు దరఖాస్తులు తీసుకుని, ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓట్లు అడిగేందుకు వస్తే వాళ్లను నీలదీయాలన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ కి మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమాల్లో మూల విజయ, రెడ్డి కౌశిక హరి ,నడిపెల్లి మురళీధర్ రావు, నారాయణదాసు మారుతి, అచ్చే వేణు బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులు సిలవె ర రవి నీరటీ శ్రీనివాస్ ఇనుముల సత్యం సత్యవతి చంద్రమౌళి గుండా కిషన్ నాయకులు పాల్గొన్నారు.






## గ్రామ పంచాయతీలకు

# గుడ్ న్యూస్

**నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ**



**హైదరాబాద్, ఫిబ్రవరి5:** తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదలయ్యాయి. కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపి.. కేంద్ర ఆర్థిక శాఖతో సంప్ర దింపులు జరపడంతో ఈ నిధుల విడుదలకు మార్గం సుగమమైంది. నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఈ నిధులు కొత్త ఊపిరి పోయనున్నాయి. రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తి కావడం, నూతన పాలకవర్గాలు బాధ్యతలు చేపట్టడంతో సాంకేతిక అడ్డంకులు తొలగిపోయాయి. గతంలో పంచాయతీల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకపోవడంతో నిధుల విడు దలను కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది.కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం.. ఎన్నికైన ప్రజాప్రతిని ధులు(సర్పం చ్‌లు) ఉంటేనే ఈ నిధులను నేరుగా పంచాయతీ ఖాతాల్లోకి బదిలీ చేస్తారు. ఇటీవల ఎన్నికలు ముగియడంతో ఈ ప్రక్రియ పూర్తయింది. పంచాయతీలకు అందిన ఈ నిధులను ప్రధానంగా మౌలిక సదుపాయాలు, పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా అవసరాల కోసం రాష్ట్ర సర్కార్ ఖర్చు చేయనుంది.